## మానుకోట గంగపుత్ర ఫిషర్మాన్ సంఘం ఎన్నికలు...

### అధ్యక్షునిగా దేశబోయిన రాధాకృష్ణ

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 02:

మానుకోట పట్టణ కేంద్రంలో గల గంగపుత్ర సంఘ భవనం నందు మానుకోట గంగపుత్ర ఫిషర్ మాన్ సంఘం ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా దేశపబోయిన రాధాకృష్ణ ప్రధాన కార్యదర్శిగా పోక్కుల శ్రీనివాస్ కోశాధికారిగా దేశబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రాధాకృష్ణ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తానని సంఘ సమస్యలు పరిష్కరిస్తారని ఏకగ్రీవంగా గెలిపించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నికల అధికారిగా గుడి పైన వెంకటేశ్వర్లు వ్యవహరించారు.


అధ్యక్షులు రాధాకృష్ణ...


పధాన కార్యదరి పోక్కుల శ్రీనివాస్


కోశాధికారిగా శ్రీకాంత్.



## పెద్దమ్మతల్లి దేవాలయ 5వ వార్షిక మహోత్సవానికి హాజరైన

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 02:

హసన్‌పర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ఐదవ వార్షికోత్సవోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మతల్లి సమేత పెద్దిరాజు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు.





ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థాన కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఎంపీ కావ్య పెద్దమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాఅని అన్నారు. గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసిన దేవాలయ అభివృద్ధికి, సదుపాయాలపై అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కమ్యూనిటికీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షులు పెద్దమ్మ నరసింహరాములు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, కిరణ్, సురేష్, గంగన్న, రాజు, మహిళ డివిజన్ అధ్యక్షురాలు అనూష ఇతర ప్రజా ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..



తొవ్వ ,హనంకొండ ప్రతినిధి ,నవంబర్ 02:

హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహా నీటిలో చిక్కుకుపోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే, అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. నాయిని రాజేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ %-% హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని రకాల సహాయక చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## Apl వాల్ పోస్టర్ విడుదల చేసిన మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ పాండురంగారెడ్డి

తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 2

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఏ పీ ఎల్ సీజన్ 5 యొక్క వాల్పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడాలలో రాణించి జిల్లా స్థాయి నుండిరాష్ట్రస్థాయి వరకు గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువకులు రాణించాలని అన్నారు అలాగే మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడాల నుండి వెనకబడడం దీనిపై స్థాయికి తీసుకురావాలంటే ప్రభుత్వం గ్రామీణ యువకులకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాండురంగారెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య మాడుగుల కృష్ణ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ దంటు మధు ఆరుట్ల గ్రామ ప్రజలు ఆర్గనైజర్ టీం ప్రజా గళం భూపాల్ పాల్గొన్నారు

## మనకెందుకులే అనుకుంటే ఎలా...?

### విపత్తు సమయాల్లో

### మన రోడ్డును మనమే బాగు చేసుకుందాం...!

### పత్రిక జర్నలిస్ట్ గంధం భరత్






తొవ్వ, కేసముద్రం, నవంబర్ 02:అర్పణపల్లి గ్రామ యువకుని చొరవతో రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు మొరంతో పూడ్చివేత అర్పణ పల్లి గ్రామములో వట్టి వాగు మొన్న కురిసిన తుఫాను తో భారీ వర్షాలు కురవగా వట్టి వాగు ప్రవాహం ప్రమాద స్థాయి కంటే మించి ప్రవహించడంతో ప్రధాన రహదారి వరద ఉధృతికి వట్టి వాగు సమీపంలో ప్రధాన రహదారి పై భారీ కుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ప్రదేశంలో అర్పణపల్లి గ్రామానికి చెందిన యువకుడు, జర్నలిస్ట్ గంధం భరత్ చొరవ తీసుకుని ఒక టిప్పర్ తో మొరం తెప్పించి డోజర్ మరియు రోడ్ రోలర్ సహాయంతో రోడ్డు చదును చేయించి వాహనదారులకు కేసముద్రం వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను మొరంతో రోడ్డును బాగు చేయించిన గంధం భరత్ ను అర్పణపల్లి గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కేసముద్రం లో పలు రైళ్ల హల్టింగ్ కోసం ఎంపి వద్దిరాజు రవిచంద్రకు వినతి .



తొవ్వ,కేసముద్రం, నవంబర్ 02

:కేసముద్రం లో పలు రైళ్ళ హల్టింగ్ కోసం ఎంపి వద్దిరాజు రవిచంద్రకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. కేసముద్రం చుట్టుపక్కల గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలకు కీలకమైన వ్యాపార మరియు రవాణా కేంద్రంగా పనిచేస్తున్న కేసముద్రం రైల్వే స్టేషన్ లో తిరుపతి-సికింద్రాబాద్ పద్మావతి ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12763) సాయినగర్ షిర్డీ-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17206/17205) షిర్డీ సాయి నగర్-కాకినాడ పోర్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17208/17207) నరసాపూర్-నాగర్‌సోల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12787/12788) సికింద్రాబాద్-గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12705/12706) సికింద్రాబాద్-మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12745/12746) పలు రైళ్ల హాల్టింగ్ విషయమై ఎంపి (రాజ్యసభ సభ్యుడు) వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు చందా గోపి , కముటం స్వామి,సింగంశెట్టి ఏకాంతం , పాల శ్రీనివాస్, ఆగే రాము, గొట్టం సుభాష్, గొట్టం లక్ష్మీనారాయణ, పూజరి అమరేందర్ తదితరులు హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలసి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భముగా ఎంపి (రాజ్యసభ సభ్యుడు) వద్దిరాజు రవిచంద్ర సానుకూలంగా స్పందించి వెంటనే కేంద్ర రైల్వే మంత్రి మరియు అధికారులతో ఫోన్లో విషయాన్ని వారి దృష్టికి తీసుక వెళ్లారు. రైల్వే అధికారులతో చర్చించి కేసముద్రం రైల్వే స్టేషన్ లో గతంలో హాల్టింగ్ ఉన్నవి మరియు కొత్తవి పలు సూపర్ ఫాస్టు మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు ప్రయత్నిస్తానని అన్నారు అని చందా గోపి తెలిపారు

## నవంబర్1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి.

### -సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 2.

నవంబర్1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభలు జరపాలని అని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో గల కాచనపల్లి అమరవీరుల స్తూపం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం,తుడుం రామన్న స్మారక స్థూపం,ఇర్సులాపురం అమర వీరుల స్తూపం,రామగుండాల అమరవీరుల స్థూపం,కారుకొండ చేపూరి ధనుంజయ,చేపూరి రంగన్న స్మారక స్థూపం,అల్లిగూడెంలోని



ముఖ్తార్ పాషన్న,దొరన్నల స్మారక స్థూపం,చేరువుముందు కొత్తగూడెం తాటి ముత్తన్న స్మారక స్థూపాలపై పార్టీ జెండాలు ఆవిష్కరించి అమరవీరుల సంస్మరణ సభలు జరుపడం జరిగింది.ఈ కార్యక్రమాలలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్యతో పాటు పార్టీ,ప్రజాసంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు ఎస్కే.మదార్,బండపల్లి వెంకటేశ్వర్లు,కన్మంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,కవిత.అరెం కోటమ్మ లు పాల్గొని మాట్లాడుతు భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టు విప్లవ కారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం,ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారన్నారు.నవంబర్ నెలలోనే కమ్యూనిస్టు విప్లవ కారులైన అగ్రశ్రేణి నాయకులు,కార్యకర్తలు అమరులైనారని అన్నారు.మార్క్సిజం.లెనినిజ%శీ%. మావో ఆలోచనా విధానాన్ని మార్గ దర్శకంగా తీసుకొని నక్సల్బరి,శ్రీకాకుళ పోరాటాలు ముందుకు వచ్చాయని,ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునాదులు వేశారని,ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు.ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతోమంది విప్లవ కారులను నిర్దాక్షిణ్యంగా,క్రూరంగా కాల్చి చంపిందని అన్నారు.విప్లవ కారుల నాయకత్వంలో లక్షలాది ఎకరాల పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర ఉందన్నారు.అమర వీరులను స్మరించుకోవడం అంటే వారి త్యాగాలను,ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని వారు అన్నారు.గ్రామ, గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి వీరభద్రం,కుంజ వసంత,గణేష్,కుక్కమూడి జనార్ధన్,చంద అరుణ,గుగులోతు హన్మా,రాంబాబు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ నిదర్శనం


## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధిబీ నవంబర్ 2

కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ రాష్ట్రంలో నిరూపించి చూపామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు.వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం 64వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌళిక సదుపాయాలు అందించి తీవ్ర పేదరికన్ని జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సగర్వంగా ప్రకటించిందని, బీజేపీ అధికారం ఉన్న భారతదేశం బంగ్లాదేశ్ కన్నా కింది స్థాయికి వెల్లిందని ఇదే కమ్యూనిస్టులకు-బీజేపీకి ఉన్న తేడా అని అన్నారు. అందుకే తాత్కాలిక తాయిలాలు కాకుండా శాశ్వతంగా ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేసి అమలుకాని హామీలిచ్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న బూర్జవా పాలకులకు ఇది చెంప పెట్టు లాంటిదని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచే కమ్యూనిస్టులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతీ గ్రామం ఓ కేరళలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు, బర్ల బాబురావు, కర్రే బాలయ్య, పున్న దత్తాద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకేం నాగరాజు, అవనగంటి హరీష్, తాటిపాముల మహేష్,బిక్షం, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్



**తొవ్వ,కేసముద్రం ,నవంబర్ 02 :**

కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో హరిహర గార్డెన్ నందు గోపాల వెంకట్ రెడ్డి - దేవేంద్ర,మంకు చంద్రా రెడ్డి నిర్మల ల కుమార్తె కుమారుడు తిలక్ రెడ్డి -మేఘన రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ నాయక్.వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, ఇది రెండు కుటుంబాలను ఒక్కటిగా కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటించి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదనంగా, సమాజంలో వివాహ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, కుటుంబ బంధాలను మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,యాదగిరి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,రాజా నాయక్ పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రీ ప్రైమరీ , ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**తొవ్వ, నెల్లికుదురు,నవంబర్02**

ప్రీ ప్రైమరీ తరగతులు బోధించేందుకు ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించనున్నది ఈ నేపథ్యంలో నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడానికి అనుమతి లభించింది. ప్రీ ప్రైమరీ బోధించేందుకు రెండు పోస్టులు మంజూరైనట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక బోధకులు (ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ )పోస్టుకు ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలి ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి బాలవిద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హత ఉన్న అభ్యర్థులకు, వితంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎంపిక ప్రక్రియలో స్థానిక మండల వాసి, స్థానిక గ్రామపంచాయతీ , స్థానిక ప్రాంతంలో నివాసి అయి ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ/ఎస్టి. బిసి/ఈ డబ్ల్యూఎస్ వారికి ఐదు సంవత్సరాలు, మాజీ సైనికులకు మూడు సంవత్సరాలు, వికలాంగులకు 10 సంవత్సరాలు, సడలింపు ఉంటుంది. ఇట్టి పోస్టు తాత్కాలిక ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు నెలకు రూ. 8000 గౌరవ వేతనం ఆయాకు నెలకు రూ.6000 గౌరవ వేతనం చెల్లించబడుతుంది విద్యా సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వీరికి గౌరవ వేతనం చెల్లించబడుతుంది అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల ఏడవ తారీఖు లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించగలరు దరఖాస్తు ఫారం తో పాటు వయస్సు విద్యా అర్హత స్థానిక నివాస ధ్రువీకరణ పత్రాలను జతపర్చాలి. దరఖాస్తు పారంలు అన్ని జిరాక్స్ సెంటర్లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# తండ్రిని కోల్పోయిన రెండు కుటుంబాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

**లకావత్ ఈర్య, శంకర్ ల మరణం బాధాకరం**

**సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్**

**ఈర్య కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యం,నెలసరి నిత్యవసర వస్తువులు, శంకర్ కుటుంబానికి రూ,, 4000/- అందజేసిన సమ్మి గౌడ్**



తొవ్వ, నవంబర్ 02:కేసముద్రం,

కేసముద్రం మండలం పెద్దమోరి తండాకు చెందిన లకావత్ మంగమ్మ భర్త లకావత్ ఈర్య ,లకావత్ శంకర్ లు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య ఈర్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఈర్య చిత్ర పటం



వద్ద నివాళులర్పించి, అదేవిధంగా లకావత్తు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఇరువురి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఈర్య కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను,లకావత్ శంకర్ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక సహాయం అందజేశారు చిలువేరు సమ్మయ్య గౌడ్.. సమ్మిగౌడ్ తనకున్న దానిలో కేసముద్రం మండలం లో ఇలాంటి ఎన్నో భీద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్న సందర్భాలను తండా వాసులు గుర్తు చేస్తూ స్సమ్మిగౌడ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ హుస్సేన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,మాజీ ఎంపీటీసీ బాలునాయక్,డోజర్ వెంకన్న,వెంకన్న,రెడ్యా, శ్రీను,శంకర్,ప్రవీణ్, యాకూబ్,కంటిపూడి అరుణ్,అందే గురువయ్య,బండారి ప్రభాకర్,శీలం యాకన్న, ఉదయ్ కుమార్, గంధసిరి నరేష్,యాకన్న, మంగ్యా ,నరేష్,ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యగిరిగుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 2**

యాదాద్రి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం లో గల మత్స్యగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ద్వార తోరణ ధ్వజ, కుంభ ఆరాధన ,మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, నిత్య హెూమాలు ,పూర్ణహతి నిర్వహించారు .అనంతరం హనుమత్ వాహనం మాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనతో ఊరేగింపు చేసి బలిహరణ నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ,కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు ఆరూరు వెంకటేష్, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, గుండు జగన్మోహన్ రెడ్డి, ఈతాప రాములు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత" ఆకుతోట" ఔదార్యం

## అనారోగ్యంతో బాధపడుతున్న షకీల్ కు ఆర్థిక సహాయం అందజేత



తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 02

ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న సూక్తిని పాటిస్తూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు తనదైన శైలిలో సహాయం అందిస్తున్న కాంగ్రెస్ మండల నేత, ఆకుతోట సతీష్ ఆదివారం మండల కేంద్రమైన నెల్లికుదురు పట్టణానికి చెందిన ఎండి షకిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మానవతా దృక్పథంతో స్థానిక నేతలతో కలిసి ఆయన స్వగృహానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఆ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అధైర్య పడవ వద్దని భరోసా కల్పించారు. పేదలకు సేవ చేయడమే తన ముందున్న లక్ష్యం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, మండల నాయకులు వెన్నం క్రాంతి రెడ్డి, కొంపెల్లి శ్రీశైలం యాదవ్, బొల్లులింగమూర్తి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# జాగృతిలో భారీగా బీసీ నాయకుల చేరికలు





తెలంగాణ జాగృతిలో భారీగా బీసీ నాయకుల చేరికలు

తొవ్వ హైదరాబాద్ నవంబర్ 02:
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, అదే విధంగా బీసీల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్నజాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ నాయకుల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె పోరాటంలో మేము సైతం అంటూ పెద్ద ఎత్తున బీసీ నాయకులు జాగృతి లో చేరుతున్నారు. తాజాగా తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ, గొరిగే రాధిక, మేడే సరిత , మేడే బాపురాజు,వీరమల్ల శారద, శివ పటేల్ సహా పెద్ద సంఖ్యలో బీసీలు జాగృతి లో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు కవిత గారు. అదే విధంగా చెంగిచర్ల ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు కూడా జాగృతి లో చేరారు. కవిత గారి పోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. అటు తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్, మియాపూర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు యువకులు మరియు తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్, మూసారాంబాగ్, మేడ్చల్ కు చెందిన విద్యార్థులు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు

### హాజరుకావాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఆహ్వానం



**తొవ్వ : 02 నవంబర్ ఎల్బీనగర్ ప్రతినిధి**
కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు హాజరుకావాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఆహ్వానంవివరాల్లోకి వెళితే ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 5న జరగనున్న కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు హాజరుకావాలని ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఈవో లావణ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త మధుసాగర్, చైతన్యపురి డివిజన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ మెసేజ్‌తో కుప్పకూలిన వ్యక్తి...

### -రూ.22 కోట్ల ట్యాక్స్ నోటీసు!




తొవ్వ న్యూఢిల్లీ, నవంబర్ 2:
నేటి కాలంలో వాట్సాప్ మన జీవితంలో అంతర్భాగమైపోయింది. స్నేహితులు, బంధువులు, సహచరులతో రోజు వందలాది మెసేజ్‌లు పంపించుకోవడం సహజమే. కానీ ఒక వ్యక్తికి మాత్రం ఆ వాట్సాప్ చాట్‌నే జీవితం మీద దెబ్బతీసింది. ఏకంగా రూ.22 కోట్లకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు అందడంతో షాక్ అయ్యాడు. కారణం %-% అతని పేరుతో ఉన్న ఒక వాట్సాప్ చాట్!ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై ఐటీ దాడుల్లో బయటపడిన మొబైల్ డేటాలో కనిపించింది. అందులో పెట్టుబడులు, వడ్డీలు, 'రిటర్న్ స్కీమ్'కు సంబంధించిన వివరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ చాట్ ఆధారంగా సదరు వ్యక్తి రూ.22 కోట్లు పెట్టుబడి పెట్టారని భావించిన ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 153%జ%, 69 కింద నోటీసులు జారీ చేసింది.అయితే ఆ వ్యక్తి ఈ ఆరోపణలను ఖండిస్తూ ం "వాట్సాప్ చాట్ నా ఫోన్ నుంచి కాదు, ఇతరుల నుంచి తీసుకున్న డేటా మాత్రమే. ఇది ఎలాంటి చట్టపరమైన సాక్ష్యం కాదు" అని వాదించాడు. కేసు చివరకు ఢిల్లీ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ వద్దకు వెళ్లింది.దర్యాప్తులో ట్రిబ్యునల్ కీలక వ్యాఖ్యలు చేసింది. "డిజిటల్ డేటా లేదా వాట్సాప్ చాట్‌లు మాత్రమే సాక్ష్యాలు కావు. వాటికి మద్దతుగా ఒప్పందాలు, పత్రాలు ఉండాలి" అని స్పష్టం చేసింది. ఎన్వలప్‌లలో ఉన్న పేర్లు స్పష్టంగా లేకపోవడంతో కేసును కొట్టివేసింది.దీంతో ఆ వ్యక్తి ఊపిరిపీల్చుకున్నాడు. అయితే ఈ ఘటన ఒక హెచ్చరికగా మారింది ం "వాట్సాప్‌లో ఏమి రాస్తున్నామో జాగ్రత్త.. అవి కోర్టులోనూ సమస్యలు తెచ్చిపెట్టవచ్చు!"

## హైదరాబాద్‌లో ఆదివారం వర్షం ధాటికి నగర జీవనం స్తంభ



హైదరాబాద్, నవంబర్ 2 :
రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షం నగర వాతావరణాన్ని చల్లబరచినా, రోడ్లపై వాహనదారులకు ఇబ్బందులు కలిగించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నమోదైంది.కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి, సూరారం, షాపూర్‌నగర్, జీడిమెట్ల, బాలానగర్, జగద్గిరిగుట్ట, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, సుచిత్ర ప్రాంతాల్లో వాన పడింది. అలాగే కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, మూసాపేట, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, ఆల్విన్ కాలనీ, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారంలోనూ వర్షం కురిసింది.అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, మారేడ్‌పల్లి, యూసుఫ్‌గూడ, వెంకటగిరి, ఎస్‌ఆర్‌నగర్, సనత్‌నగర్, రహమత్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, కృష్ణానగర్, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లోనూ వర్షం కురవడంతో పలుచోట్ల నీటి నిల్వలు ఏర్పడ్డాయి.అకస్మాత్తుగా కురిసిన వర్షంతో రోడ్లపై వాహనాలు నత్తనడకన కదలగా, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులు తీవ్రంగా ఇరుక్కుపోయారు. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయినట్లు సమాచారం.



## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. ఎవరిని వదిలే ప్రసక్తే లేదు

### మణుగూరు బి ఆర్ ఎస్ కార్యాలయ దాడి పై ఫైర్

### రేగా కాంతారావు



తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 02:
భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పట్టణంలో జరిగిన బీఅర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేసిన దాడిని ఖండిస్తూ పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావు సోషల్ మీడియా వేదికగా హాట్ కామెంట్స్ చేశారు. భౌతిక దాడులకు భయపడేది లేదని.. ఎంత రెచ్చకోడితే అంత ఎక్కువ ప్రశ్నిస్తామన్నారు. ఫ్లెక్సీ కట్టినంత మాత్రాన అయ్యేదేంటని.. కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు.ఎవరులేని సమయాన భౌతిక దాడులు చేయడం సిగ్గుపడాల్సిన చర్య అని పేర్కొన్నారు. భౌతిక దాడులు పిరికి పందల చర్య అని మండిపడ్డారు. కార్యకర్తలు సమన్వయం పాటించాలని.. భవిష్యత్ తమదేనన్నారు. మణుగూరు పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. ఎవరిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి నిప్పంటిచారు. దీంతో ఫర్నీచర్ మొత్తం కాలిపోయింది. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో మణుగూరులో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ కార్యాలయంగా.. చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణుల దాడిపై గులాబీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

## జూబ్లీ హిల్స్ ఎన్నిక రెఫరెండమే కేటీఆర్

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 2:
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రతిబింబిస్తుందని, ఇది కచ్చితంగా రెఫరెండమేనని బీఆర్?ఎస్? పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్? అన్నారు. పదేళ్ల అభివృద్ధి, రెండేళ్ల అరాచకం మధ్య జరుగుతున్న పోటీలో అధికార పార్టీది దింపుడు కళ్లెం ఆశ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పునరాగమనానికి జూబ్లీహిల్స్ ఫలితం నాంది కాబోతుందంటున్న కేటీఆర్?తో ఈటీవీ ప్రత్యేక ఇంటర్వ్యూ.హైదరాబాద్?లో మొత్తం బీఆర్?ఎస్సే : 2014 తర్వాత హైదరాబాద్? మహానగరంలో జరిగిన ప్రతి ఎన్నికలో బీఆర్?ఎస్? అప్రతిహతంగా గెలుస్తూనే వస్తుందని, ఏ ఒక్క సారి కూడా ఓటమి అనేది ఎదురుకాలేదని కేటీఆర్ అన్నారు. ఈ సారి కూడా తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, హైదర్శాబాద్? ప్రజలు వారికి ఇప్పటికీ కూడా కేసీఆర్? సీఎంగా ఉన్నట్లు భావిస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్? ప్రజలు ఒక్క సీటు కూడా కాంగ్రెస్? పార్టీకి ఇవ్వలేదని, వారి దృష్టిలో ఇంకా బీఆర్?ఎస్? ప్రభుత్వం ఉన్నట్టుగానే కనబడుతుందని చెప్పారు. ఉపఎన్నికకు భయపడి అజారుద్దీన్?కు మంత్రి పదవి వచ్చిందని, బీహార్?లో కాంగ్రెస్?ను వ్యతిరేకిస్తున్న మజ్లిస్ జూబ్లీహిల్స్?లో మాత్రం ఎందుకు మద్దతు ఇస్తుందో సమాధానం చెప్పాలని అన్నారు.

